# పోల్చబడిన ఇరువై ఆత్మీయ పాఠములు

దీపక్ చోప్ర ద వే ఆఫ్ ద విసర్డ్, నీకు కావలసిన జీవితాన్ని సృష్టించుకోడానికి అవసరమైన ఇరువై ఆత్మీయ పాఠములు అనే పుస్తకమును రచించినాడు(1). ఈ వ్యాసములో నవీన యుగము మరియు హిందూత్వమును చూపించే చోప్రయొక్క ఇరువై పాఠములు, యేసుక్రీస్తుయొక్క మరియు బైబిలుయొక్క బోధలతో పోల్చబడుతాయి. ఈ వ్యాసముయొక్క ఉద్దేశము హిందూత్వములో మరియు నవీన యుగములోని సామాన్యమైనబోధను, క్రైస్తవబోధతో పోల్చి చూచినపుడు వ్యత్యాసముగలదనియు - ఈ రెండును వ్యతిరేకమైనవాటియొక్క పతనయనియు చూపుట.

ఈ రెండు పోల్చబడిన పాఠములు నా చేత వ్రాయబడినవి. నేను చోప్ర పాఠములను సాధ్యమైనంత న్యాయముగా సంగ్రహించుటకు ప్రయత్నించితిని. నేను ఆయన వ్రాసిన ప్రతియొక్క పాఠము లేదా అధ్యాయము ముందుగల ఒకటి లేక రెండు ఏటవాలుగా వ్రాసిన పాఠములను వ్రాసి, వాటిని వివరించుటకు ప్రయత్నించితిని. ఇది కష్టము, ఎందుకనగా ఆయన వాస్తవానికి చాల పాఠములలో రెండు లేక మూడు ముఖ్య విషయములు వ్రాయుచున్నాడు మరియు కొన్ని సార్లు స్వల్ప మార్పుతో ఒకే ముఖ్య విషయాన్ని మరల మరల చెప్పుచుండును. ప్రతి పాఠములో ఎక్కువగా చర్చించబడిన లేక ప్రబలమైన ముఖ్య సారాంశమును ఎన్నుకొంటిని. చోప్ర ఆయన దృక్పథాన్ని వివరించుటకు మెర్లిన్ మరియు ఆర్థర్‌ల ఫాంటసీ పెర్సోనాస్‌యొక్క మాధ్యమాన్ని, వారి బోధ మరియు సంభాషణయొక్క కల్పనాకథ సృష్టిని తీసికొని ఉపయోగించుకొనును. నేను బైబిలునందుగల యేసుయొక్క చారిత్రాత్మిక బోధలతో పోల్చుదును.

నీకు కావలసిన జీవితమును సృష్టించుకొనుటకు
( నవీన యుగముకొరకు దీపక్ చోప్ర )

మొదటి పాఠము:

**" మనందరిలో ఒక మాంత్రికుడున్నాడు. ఈ మాంత్రికుడు అన్నిటిని చూస్తాడు. అన్నిటిని తెలిసికొంటాడు."**

**" ఈ మాంత్రికుడు అమరత్వముయొక్క రహస్యమును కల్గియున్నాడు."**

ఈ మాంత్రికుడు మన ప్రతియొక్కరిలో దేవుడున్నాడని తెలిసికొనే జ్ఞానమును పొందిన వ్యక్తి. జ్ఞానమువెనుకనున్న ప్రత్యక్షతలలో మరియు మానవుని మర్త్యమువెనుక అపరిమితమైన మరియు దాగిన ఆత్మయున్నది. జీవించుచున్న సృష్టములలో విశ్వమున్నది. మరియు అక్కడ వాస్తవము కనుగొనబడినది. ఈ అంతరాత్మను కనుగొని జ్ఞానమును పొందిన వ్యక్తికి సాదృశ్యముగా చోప్ర ఈ మాంత్రికుని ఉపయోగించుచున్నాడు. మానవుడు వెదికే ప్రశ్నలన్నిటికి జవాబులు అతనిలోనే ఉన్నవి.

రెండవ పాఠము:

**" నిర్దోషత్వము తిరిగి వచ్చినపుడు మాత్రమే ఈ మాంత్రిక సంబంధమైనది తిరిగి వచ్చుట జరుగుతుంది."**

దేవుడు నీకు సృష్టించిన జీవితమును జీవించుటకొరకు
( యేసు క్రీస్తుకొరకు పాల్ రీడ్ )

మొదటి పాఠము:

**" దేవుడనేవాడు ఒకడున్నాడు. ఆయన నీవు కాదు."**

దీనికి వ్యతిరేకముగా బైబిలు దేవుడు ఉన్నాడు. గొప్ప "నేను" అని బోధించుచున్నది. ఈ దేవుడు పూర్తిగా వ్యక్తిగత ఆధారితుడు మరియు వ్యక్తిగత ఉనికిగలవాడు. ఆయన నీవు కాదు. ఆయనను కనుగొనుటకు మానవునిమీద ఆధారపడి ఉండడు. ఆయన మానవుని నుండి ప్రత్యేకమైనవాడు; మరియు మానవుడు ఆయన సృష్టి, మానవునికి దేవుని తెలిసికొనే సామర్థ్యమున్నది గాని దేవుడయ్యే సామర్థ్యము లేదు. మానవుడు వెదికేవాటికి జవాబులు అతని బయట, దేవుని వ్యక్తిత్వములోనున్నవి.

రెండవ పాఠము:

**" దేవుని యొక్క కల్పనా శాసనముచేత ఈ లోకము విశేషమైన ఉనికి కలిగియున్నది."**

మానవుని "నిర్దోషత్వము" అనే స్వాభావిక స్థితి దాని ఆత్మయొక్క అన్ని వివరములను మరియు క్రమములను అతిక్రమించి జీవించే సామర్థ్యము. మానవుడు అనుభవము మరియు వాస్తవముయొక్క సృష్టికర్త. ప్రపంచములోని ప్రతి దానికి మనము ప్రాణమునిస్తాము. నీవు దేనిని చూస్తావో ఎట్లా చూస్తావో అది ముఖ్యమైనది ఎందుకనగా అది వాస్తవాన్ని సృష్టిస్తుంది.

ఫలానిదని తెలియకుండ ఒక క్రొత్త దృక్పథముతో ఆలోచించండి. నీ వాస్తవికతలో నీ మనస్సును బంధించబడనియ్యవద్దు. నీ నిర్దోషత్వము మాత్రమే నిజమైన ఉనికిని కలిగియున్నది. నీవు ప్రతిదానిని దేవుడని మరియు నీవే నీ వైపు చూచుచున్న దేవుడవని తెలిసికొనుట ద్వారా నిర్దోషివి అవుతావు. నీ స్వంత దృక్పథాలు మరియు జ్ఞానము కలిగి యుంఢుట విశ్వమునకు ప్రాణము మరియు వాస్తవికతను అనుగ్రహించును.

దేవునిచేత విశేషముగా సృష్టించబడిన లోకమునకు, దాని నియమములు మరియు వాస్తవికతలకు బద్ధులమైయున్నాము. దేవుడు భూమ్యాకాశములను సృష్టించెను. విశ్వముయొక్క ప్రకృతి సిద్ధమైన మరియు ఆత్మీయ నియమములకు బద్ధులమైయున్న మనము ఆయన సృష్టిలో ఒక భాగమై యున్నాము. మనము గ్రహించినా, గ్రహించకపోయినా, చూచినా, చూడకపోయినా, తమంతటతాము విశేషముగాను మరియు వాస్తవంగాను జీవిస్తున్న వస్తువులను(జీవులను) మనము చూస్తున్నాము. మనము గ్రహించినదానిని వక్రముగా చేయవచ్చును. వాస్తవము మనచేత సృష్టించబడదు కాని మనము తప్పకుండా దానిని కనుగొంటాము మరియు కనుగొనగలము. మన తలంపులు మరియు ఊహలు వాస్తవములు కాని వాస్తవాన్ని సృష్టించవు; అవి నిజము కావచ్చు, కాకపోవచ్చు.

మూడవ పాఠము:

**" దృశ్యము మారుతుంది, కాని దర్శకుడు మారడు."**

మూడవ పాఠము:

**సృష్టములు స్వాభావోద్దృష్టిలోపముగల ప్రత్యేకమైన జీవులు. మానవులకు**

**గ్రహించగల మనస్సులతో దేవుడు మనకు వరమిచ్చినను, మానవులు పరిమితమైన జ్ఞానముతో గ్రహిస్తారు.**

జ్ఞానముపొందిన వ్యక్తి లోకముయొక్క రాకడపోకడలను చూస్తాడు ఎప్పుడునూ తెలివిగా వ్యవహరిస్తాడు మరియు అన్నిటిని గ్రహిస్తాడు. ఈ వ్యక్తి స్వాభావికముగా చూస్తాడు మరియు తెలిసికొంటాడు. జ్ఞానమును వివేకవిశిష్టమైన మనస్సు ద్వారా పొందలేము. ఒక సృష్టమును గూర్చి కల కనడంలో మరియు నిన్ను గూర్చి ఆ సృష్టము కల కనడంలో తేడా ఉంది. వాస్తవానికి అవి రెండును ఒకే విషయము. ఇది ఎందుచేతనంటె సమస్త ప్రపంచము ఒక పెద్ద ఏకీభవించిన జ్ఞానము మరియు ఆత్మకు, ఆత్మ చూచే లోకానికి కొంచెము తేడా ఉన్నది.

సమస్తమును తెలిసిన దృష్టి దేవునిది మాత్రమే. మానవుడు సరిగ్గా లేక తప్పుగా గ్రహించగలిగిన ఇచ్ఛాపూరితమైన మరియు భిన్నమైనవాడు. మనము వేరొకరి కల కాదు కాని దేవునియొక్క సృష్టి. మన గ్రాహ్యములు- స్వాభావికముగా గాని లేక తర్కము ద్వారా గాని- రెండును లోపభూయిష్ఠములైనవే. అయిననూ, తర్క మనస్సు ద్వారా మరియు చరిత్రలోగల విశేషమైన సత్యమును దేవుడు మనకు వివరించుటకు తర్కము ఆధారపడదగినదే.

నాల్గవ పాఠము:

**" అపరిమితమైన పాత్రలను పోషించుట నీ విధి. కాని ఈ పాత్రలన్నియు నీవు కాదు."**

**"మాంత్రికుడు తనకంటె పెద్దదైన లోకమును గూర్చి కలగంటూ అతడు తనను గూర్చి ఒక స్థానిక సంఘటన అని నమ్ముడు.**

నాల్గవ పాఠము:

**వ్యక్తి ఒక్కడే. ఈ వ్యక్తి దేవునిచేత సృష్టించబడి వ్యక్తిత్వము కల్గి ఉన్న పరిమితమైనవాడు.**

దేవుని స్వరూపములో దేవునిచేత సృష్టించబడినందువలన మానవ జీవితము పరిశుద్ధమైనది. దేవుని తెలిపి గల సామర్థ్యము కల్గిన మరియు తన వ్యక్తిత్వాన్ని

***మాంత్రికుడుస్థానిక సంఘటనలను కలగనే ఒక లోకము."***

నీవు ఇప్పుడు పోషించుచున్న పాత్ర మరియు వ్యక్తికంటె నీవు గొప్పవాడివి. నీవు అపరిమితమైన మరియు అనంతమైనవాడివి (కాలము లేని వాడవు).

మనము నిరంతరము పోషించుచున్న అంతులేని పాత్రలకు, జీవించుచున్న ఈ శరీరములు కేవలము తాత్కాలిక పాత్రలు మాత్రమే. నిజంగా స్వతంత్రులముగా మరియు జ్ఞానము పొందిన వారముగా కావాలంటే, నీవు నీ పాత్రలలోనుండి బయటికి వచ్చి నీవు ఆలోచించుచున్నదానిని అధిగమించి సాధారణమైన ఎరుగుదలలోనికి (జ్ఞానములోనికి) ప్రవేశించాలి. నిజమైన మానవత్వమనగా ప్రస్తుతము ఉన్న కవచముయొక్క పరిమితులను అధిగమించి బయటపడి పేరులేకుండా, నిశబ్దముగా కేవలము నీవు ఉన్నావు అనే ఎఱుగుదలను కల్గియుండుట.

ఎరుగగల దేవుని స్వరూపములో మానవుడు చేయబడ్డాడు. నీవు కాలము మరియు శూన్యములోనికి జన్మించిన పరిమిత సృష్టానివి. జీవించడానికి నీకు ఒకేఒక్క జీవితము కలదు. తరువాత దేవునికి లెక్క అప్పజెప్పవలసినవాడవు. నీవు ఈ జీవితములో ఏమి చేయుచున్నావనేది చాల ప్రాముఖ్యమైనది, మరియు మానవులందరు దేవుని మహిమ పరచడానికి, గౌరవించడానికి మరియు ఆయన ఉద్దేశాలను నెరవేర్చడానికి జీవించారా లేక దేవుని మార్గములను వ్యతిరేకిస్తూ ఆయనకు విరోధులుగా జీవించారా అని దేవుడు తీర్పుతీరుస్తాడు.

ఐదవ పాఠము:

***" మాంత్రికులు మరణమునందు నమ్మిక ఉంచరు "***

జీవితమనేది ఆది అంతములు లేని

ఐదవ పాఠము:

***మరణమనేది వాస్తవము.***

జీవితమునకు ఆది అంతములు గలవు.

నిరంతరంగా కొనసాగేది. మరణమనేది మనస్సుయొక్క ఒక చెడ్డ అలవాటు, అది ఒక భ్రమ. జ్ఞానము కల్గినవారు కాలాతీతముగా జీవిస్తారు; వారు నిత్యశక్తిగా జీవిస్తారు. ఆత్మ లేక జ్ఞానము ఈ లోకానికి మరొక రూపములో తిరిగి వచ్చుటకు చావును మోసికొనిపోయె పదార్థమును తట్టుకొంటుంది.

ఆరవ పాఠము:

***" మాంత్రికుని జ్ఞానము ప్రతిచోట ఉనికిని కలిగిన ఒక ప్రదేశము. "***

***" ఈ ప్రదేశములోగల జ్ఞానప్రవాహములు నిత్యమైనవి మరియు ఎల్లప్పుడు ప్రవహించును. "***

నీ స్వంత జ్ఞాపకములు మరియు అహంకార మనస్తత్వము వాస్తవికత ఏకత్వమునుండి నిన్ను కేవలము వేరుపరుస్తుంది. నీవు నీ అహంకార మును ప్రక్కకు పెట్టి జ్ఞానము మరియు వాస్తవము కలిగిన మహా సముద్రమునంతయు అనుభవించాలి.

చావును మనము ఊహించి విడిచి పెట్టలేము. మానవుడు దేవునికి వ్యతిరేకముగా చేసిన తిరుగుబాటు వలన మరణము లోకములోనికి ప్రవేశించినది. చావుయొక్క వాస్తవికతనుబట్టి భయము పుడుతుంది. మనము శరీరముకంటె ఎక్కువైనవారము. మనలో ఆత్మ కూడా ఉన్నది. ఆత్మ శరీరమును జీవింపజేస్తుంది కాని తిరిగి ఈ భూమిమీదికి రాదు.

ఆరవ పాఠము:

***దేవుడు సమస్త జ్ఞానము మరియు వివేకము కలిగిన సర్వజ్ఞాని మరియు నిత్యుడు.***

మన ధ్యేయమేమనగా దేవునితో సంబంధమును కలిగియుండుట మరియు సత్యమును గూర్చిన విశేషమైన జ్ఞానమును కలిగియుండుట. మనము పరిమితమైనవారము మరియు సర్వ జ్ఞానులము, సర్వములోఉన్నవారము కాము. అమర్త్యుడు మరియు సర్వజ్ఞానియైన ఏకైక నిజ దేవుని తెలిసికొనులాగున దేవుడు యేసుక్రీస్తు రూపములో మనుష్యాకారములో లోకములోనికి ప్రవేశించెను.

ఏడవ పాఠము:

**"జ్ఞానముయొక్క తలుపులు శుద్ధము చేయబడినప్పుడు అదృశ్యమైన ప్రపంచమును చూడ నారంభింతువు."**

పరిశుద్ధత అనేది నీతికి సంబంధించిన విషయము కాదు, జ్ఞానమునకు సంబంధించిన విషయము. ఇది లోకమును నూతనమైనదిగా చూచే ఒక విధానము. కపటమైన మరియు అదృశ్యమైన లోకము ద్వారా పరిశుద్ధతను కనుగొంటాము. మన ప్రకృతిసిద్ధమైన శరీరములనుండి స్వేచ్ఛగా ఉంటాము కాబట్టి మెళకువగా నుండుటకంటె కలకనుట అనేది ఎక్కువైన వాస్తవిక స్థితి. మిక్కిలి నిశ్శబ్దములో మనము అత్యున్నతమైన కారణము మరియు ఆత్మలోనికి తిరిగి వచ్చి శాంతియుతముగా ఉంటాము.

ఏడవ పాఠము:

**పరిశుద్ధతయనగా మన పాపములకు క్షమాపణ పొందుట.**

పరిశుద్ధత మానవత్వముయొక్క నీతి మరియు విశ్వాసమైన స్థితి. మనము చేసిన (లేక చేయవలసియుండిన), చెప్పిన లేక తలంచిన విషయముల వలన దేవుని నియమము మరియు సంపూర్ణతను పొందలేకపోవుచున్నాము. క్షమాపణ అనేది తటస్థస్థితిని కలిగిన అంతరంగ ప్రపంచానికి తప్పించుకొనుట కాదు గాని మానవులతో మరియు దేవునితో సంబంధాలను తిరిగి స్థాపించుటకు నిజమైన క్షమాపణను కనుగొనుట.

ఎనిమిదవ పాఠము:

**"శక్తియొక్క స్థానము అంతరాత్మలోనున్నది."**

ప్రేమ అంటే తన్నుతాను అంగీకరించుకొని తన నిజమైన అంతరాత్మను కనుగొనుటకు భౌతికమైన అహంకారమును ప్రక్కకు పెట్టడము.

ఎనిమిదవ పాఠము:

**ప్రేమ దేవునినుండి పుట్టుచున్నది.**

మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమైయుండుటకు తన కుమారుని పంపెను(2). ప్రేమ ఎరుగుదలకు సంబంధించినది,

ఈ జ్ఞానము ద్వారా మరియు ఏకత్వము ద్వారా ప్రేమయొక్క శక్తిని అనుభవించవచ్చును. గొప్పదైన అంతర్ జీవియొక్క ఆంతర్య శక్తితో జ్ఞానము కలిగియుండుట ఆత్మయొక్క వాస్తవిక శక్తితో కొనిపోబడుట. ఏకత్వముయొక్క లోతైన ఆంతర్య ఎదుగుదల మరియు విశ్వముయొక్క ఆధిక్యతగల బిడ్డ అనే నిశ్చయత కలిగి యుండుట ప్రేమయొక్క శక్తియైయున్నది.

తొమ్మిదవ పాఠము:

***" మాటలలో పొందుపరచబడిన ఉద్దేశములు మాంత్రిక శక్తిని కలిగియున్నవి."***

జ్ఞానము పొందిన జీవితము ద్వారా ఒక మానవుడు తన ఉద్దేశాలను మాంత్రిక శక్తిని కల్గిన మాటలలో పెట్టి వాటిని అతని కొరకు శక్తివంతమైన బలములుగా ఏర్పరచుకొనగలడు. నీవు నీకు కావలసిన జీవితమును సృష్టించుకొని నీ హృదయాభిలాషలను నెరవేర్చుకొనవచ్చును.

గొప్ప విశ్వ ఆత్మ కొరకు వ్యక్తిగత ఆత్మను కాదనుట కాదు. ప్రేమ ఒక త్యాగపూరితమైన కార్యము, దేవుడు మన కొరకు యేసులో చేసిన విధముగా ఇతరుల కొరకు తన ప్రాణమును పెట్టిన ఒక వ్యక్తిగతమైన కార్యము.

తొమ్మిదవ పాఠము:

***దేవునికి ఇష్టమైనదేదో, అంగీకారమైనదేదో మనము నేర్చుకొనవలెను.***

మన కోరికలు చెడ్డవిగా మరియు నాశనకరమైనవిగా ఉండవచ్చును. దేవుని మార్గములను మనము నేర్చుకొని మంచి చెడుల మధ్య తారతమ్యాన్ని నేర్చుకొనవలెను. చరిత్రయంతటిలో దేవుడు మానవుని మనసాక్షిలో ఆయన చిత్తమును బయలుపరచి ఆయన మార్గములను మానవునితో చెప్పెను. నిజమైన జీవితము మన కోరికలను ఖచ్చితముగా చెప్పడం కాదు కాని దేవుని సంతోషపరచునదేదో దానిని నేర్చుకొనడం.

పదియవ పాఠము:

**" పూర్తి వాస్తవికతలో భాగమైన ఆత్మయొక్క ఛాయను మనము కలిగియున్నాము."**

**'ఈ ఆత్మఛాయ అంగీకరించబడి నప్పుడు వ్యక్తపరచబడుతుంది. అది వ్యక్తపరచబడినపుడు ప్రేమగా మారుతుంది."**

మనము ఎవరిమో-అనే అనేక భిన్న భావనలు మనలో జీవము కలిగి యుండుటకు పోటీపడుచుండును. నీలో నీవు బహుశా బంధించిన ఆత్మ ఛాయను అంగీకరించుటకు నేర్చుకొనుము. శ్వాసను నియంత్రించుట ద్వారా మనలో పోటీపడుచున్న వ్యక్తిత్వాలతో మరియు గతస్మృతులతో సంబంధమును పెట్టుకొనగలము. మనము పాత శక్తులను, దుష్ప్రభావము కల్గిన తీర్పులను మరియుదోషారోపణ చేసే తలంపుల నుండి విడుదలను పొంది మన వాస్తవమైన ఆత్మ ఛాయను వ్యక్తపరచుకొనగలము.

పదియవ పాఠము:

**మనము విధేయత చూపుటకు నేర్చుకొనవలసిన దేవుడొకడున్నాడు. మరియు ఆయనను నమ్ముట వలన మనము సరిచేయబడుతాము.**

మన అత్యధిక అవసరము దేవునితో సరిగా ఉండడమే. దేవునితోగల మన సంబంధము పాపముచేత తెంచబడింది. మన స్వంత మనసాక్షి దీనికి సాక్ష్యమిచ్చుచున్నది. దేవునితోగల మన సంబంధమును యేసు క్రీస్తునందు విశ్వాసముంచుట ద్వారా కలుపుకొనగలము. మన స్థానములో యేసుక్రీస్తు సిలువలో చేసిన బలి అర్పణ ద్వారా మనకు క్షమాపణ అనుగ్రహించ బడింది. మన పాపములయొక్క శిక్షను ఆయన తనమీద వేసికొన్నాడు. ఆయనను నమ్ముట ద్వారా మరియు ఆయనయందు విస్వాసముంచుట ద్వారా క్షమాపణను కనుగొని దేవునితో సరిచేయబడగలము.

పదకొండవ పాఠము:

**" మాంత్రికుడు ఆల్కెమికి గురువు. ఆల్కెమి అంటె రూపాంతరము." " నీవు లోకమైయున్నావు. నిన్ను**

పదకొండవ పాఠము:

**దేవుడు తన ప్రేమ మరియు కృప ద్వారా మానవునిలో మార్పు కలుగజేయును; ఈ మార్పు కొరకైన మన నిరీక్షణ**

**నీవు మార్చుకొన్నప్పుడు, నీవు జీవించుచున్న లోకము కూడా మార్పుచెందుతుంది."**

దేనితోనైననూ బంధాలు తెంచు కొనుట ద్వారా మనము ఒక పరిధిని దాటి ఆల్కెమియొక్క శక్తిని చేరుట ద్వారా మన అంతరాత్మను మార్చుకొనవచ్చును. నిజమైన లోకము మరియు వాస్తవము నీలోనే ఉన్నవి. మనలోనున్న పవిత్రమైన జీవి వలన మనలను మనము మార్చుకొన వచ్చును. మనమే లోకము కనుక, మనలను మనము మార్చుకొన్నప్పుడు మనము లోకమును కూడా మార్చెదము.

**దేవునితో నడచుట కొరకే.**

ఈ మార్పు కొరకైన నిరీక్షణ మనలో లేదు, కాని ఇది మన ప్రమేయము లేకుండనే దేవుని వ్యక్తిత్వములోనున్నది. మానవుని అంతర్యము చెడిపోయినది మరియు మనకు రక్షించే దేవుని హస్తము అవసరమైయున్నది. ఆయన తన కృప మరియు దయవలననే తన పనిని జరిగించుటకారంభించును కాని మనము అర్హులమని కాదు. మనము ఆయనతో అనుదినము నడుచు చుండగా, ఆయన మనకు తన మార్గములను బోధించి, మనలో మార్పును కలుగజేసి మరియొక్కువగా అంతకంతకు ఆయన కుమారుడైన యేసువలెనగునట్లు చేయును.

పన్నెండవ పాఠము:

**" క్రమము అక్రమముయొక్క మరియొక ముఖము. అక్రమము క్రమముయొక్క మరియొక ముఖము. "**

**" జ్ఞానవ క్రమము నియమాలతో కూడుకొనినది. మాంత్రికుని క్రమమునకు నియమాలు లేవు - అది ప్రకృతి సిద్ధమైన జీవముతో ప్రవహిస్తుంది."**

జీవితము ఇచ్చేదే జీవముగా వస్తుంది. తెలియని భవిష్యత్తును

పన్నెండవ పాఠము:

**దేవుడు సర్వాధికారిగా మన జీవితమును క్రమబద్ధీకరించి ఒక ఉద్దేశముకొరకు దానిని విచారణ చేయుచున్నాడు.**

ఈ జీవితము దానితో పాటు అర్థముచేసికొనుటకు కష్టమైన విషయములను తెస్తుంది. ఇవి ఒక ఉద్దేశము కొరకని మనము వివేకముతో తెలిసికొనుటకు

అంగీకరించి గలిబిలితో జీవించుటకు మరియు జీవితములో దానిని ఒక భాగముగా అంగీకరించుటకు నేర్చు కొనవలెను. నియమములు మనలను నిర్భంధించి క్రమముయొక్క ఒక తప్పుడు నిరీక్షణకు మనలను గురిచేస్తాయి. జీవితాన్ని అది వచ్చే విధంగానే అంగీకరించాలి. జీవితములో క్రమమును ఎప్పుడునూ విధించకూడదు.

కష్టమైన సంఘటనలు మన జీవితములో ఉన్నవి. అయిననూ దేవుడు ఆయనను వెదకి, జ్ఞానముతో ఆయన తట్టు చూచే వారికి ఆయన ఉద్దేశాన్ని బయలుపరచెను. మన జీవితమునకు సహాయపడుటకు సరిపడు నియమాలు చేసికొనగల సత్యమును మరియు సూత్రములను మనము గమనించగలము. ఆయన నీతిని మరియు మంచితనమును వివరించే నియమాలను దేవుడు ఆయనే మనతో చెప్పెను.

పదమూడవ పాఠము:

***" నీవు అనుభవించే వాస్తవము నీ అపేక్షల(ఎదురుచూచుట) యొక్క అద్దములోని ప్రతిబింబము. "***

మర్త్యులున్న ప్రపంచము వారి ఆశలనుబట్టి నిర్ణయించబడుతుంది. ప్రతి దినము ఈ ఆశల ద్వారానే వాస్తవాన్ని చూచే వారి అలవాటు అవాస్తవమైన(అబద్ధమైన) నిలకడను గూర్చిన జ్ఞానమును కలుగజేయును. మనకు తెలిసిన ప్రపంచము ఒక భ్రమ మాత్రమే; తెలియని ప్రపంచము జ్ఞానము పొందినవాడికి, మాంత్రికుడికి ఒక స్వేచ్ఛా ప్రపంచమైయున్నది.

పదమూడవ పాఠము:

***మనకు కనిపించే ఈ ప్రపంచము వాస్తవమై యున్నది. కాని ప్రపంచమంతయు అక్కడ లేదు. అదృశ్యమైన ప్రపంచము కూడా ఒకటియున్నది.***

కన్పించుచున్న ఈ ప్రపంచము వాస్తవమైనది. మన గ్రాహ్యతలను(జ్ఞానమును) అపార్థము చేసికొనగలము. ఇక్కడ ఒక విశేషమైన వాస్తవము ఉన్నది. మన ఊహాలు మరియు శక్యతలు(సాధ్యతలు) కలిగిన లోకములోనికి తప్పించుకొని పోకూడదు కాని మన మానవ ఉనికికి సంబంధించిన వాస్తవములతో వ్యవహరించాలి. మానవుడు శరీరముకంటె ఎక్కువగా ఆత్మ కూడా అయియున్నట్లుగా ఈ ప్రపంచానికి కూడా ఇంకొక ఆత్మీయ ప్రమాణమున్నది.

పద్నాల్గవ పాఠము:

***" మాంత్రికులు పోగొట్టుకొనినదాని కొరకు విచారించరు ఎందుకనగా పోగొట్టుకొనబడేది వాస్తవమైనది కాదు. "***

మనము మరణమును మరియు నష్టమునధికమించి జీవించాలి ఎందుకంటె జీవనశక్తి, పునర్జన్మ అనే ప్రవాహములో నూతన పరచుటకును మరియు పునర్ సృష్టి చేయుటలోను కొనసాగుతుంది. మనము నష్టమునమభవించినప్పుడు దానిని హత్తుకొనియుంటాము కాని వాస్తవానికి ఏమియునూ పోగొట్టుకొనలేవు.

పద్నాల్గవ పాఠము:

**మరణము మరియు నష్టము వాస్తవమైనవి.**

మరణము మరియు నష్టము నిజమైనవి. అవి మిక్కిలి బాధాకరముగా ఉండవచ్చును; ఈ బాధ నిజమైనది మరియు అవివేకమైన భ్రమ కాదు. మరణము మరియు నష్టము ఎరుగకయుండవలసినవికావు. మరియు ఇవి మానవ జాతికి విశ్వపాఠములు కలిగి యున్నవి. యేసుక్రీస్తు సిలువ మీద క్షమాపణను అనుగ్రహించుటకు మాత్రమే రాలేదుగాని, ఆయన పునరుద్ధానము ద్వారా ఆయనను నమ్మినవారియెడల మరణముయొక్క శక్తిని పోగొట్టెను.

పదిహేనవ పాఠము:

***" బంధాలు లేని ప్రేమ ఎక్కడ అతి తక్కువగా నిరీక్షించబడుతుందో అక్కడ స్వేచ్ఛమైన ప్రేమ ఉంటుంది. "***

ప్రేమ అనేది అంటిపెట్టుకొనే ఒక భావన కాదుగాని ఇది అన్ని విషయములనుండి ఎడబాటును కల్గియుండేది. ప్రేమలో తీర్పు తీర్చుట లేక స్వాధీనపరచు కొనుట అనేది లేదు. ప్రేమ అనేది

పదిహేనవ పాఠము:

**ప్రేమ అనేది ఒక త్యాగపూరితమైన ఒప్పుకోలు.**

ప్రేమ అనేది ఒకడు తన్నుతాను త్యాగపూరితముగా అప్పగించుకొనుటకు చేసికొనిన ఒప్పుకోలు. ప్రేమ సత్యములో మరియు సరియైన విషయములలో జీవించలేనట్లు చెడుతనము, తప్పిదములు మరియు శత్రువుల ఉనికి లేదనుట కాదు. ప్రేమ అంటే ఒకడు తన్నుతాను తెలిసికొనుట కాదు కాని తన్నుతాను

ప్రేమించుటకు నేర్చుకొనుటయే.

పదహారవ పాఠము:

**" మాంత్రికుడు అన్ని కాలాలలో ఒకే సమయాన జీవిస్తున్నాడు."**
**" మాంత్రికుడు ఒక సంఘటనను గూర్చి అనంతమైన రీతిలో ఎన్నో విధాలుగా చూస్తాడు."**

అన్ని సమయములను, కాలములను ఊహించి, ఈ సమయములను మరియు కాలములయొక్క పరిమితులను అధిగమించి నిన్ను నీవు వ్యాపింపజేసికొనవచ్చును. ఇట్లా చేయుటవలన నీవు ఎక్కడ ఉండినప్పటికిని విశ్వముయొక్క కేంద్రములోనుండుటకు నేర్చుకొనవచ్చును. నీవు నిత్యత్వముయొక్క కేంద్రమైయున్నావు మరియు ముందుకు దూసుకొని వచ్చే శక్తి ద్వారా కాలము మరియు స్థలముయొక్క ఏకత్వములో జీవించగలవు.

వాస్తవానికి మనలను అత్యంతంగా గాయపరచిన వారిని సహితము ప్రేమించగలిగే ప్రేమతో కూడుకొనిన ప్రేమ ఇది.

పదహారవ పాఠము:

**నీవు కాలము మరియు స్థలముయొక్క సృష్టి.**

నీవు లేని లేక నీవు లేకుండిన స్థలములను మరియు సమయములను నీవు ఊహించినను, అవి అసలు నిజముగా ఉండుటకును నీవు వాటిని ఊహించుకొనుటలోను చాల వ్యత్యాసమున్నది. స్థలము మరియు కాలమునధికమించి ఊహించుకొనుట ఒక భ్రమకు సంబంధించిన విషయము. మనస్సును విశాలపరచి ఒక క్రొత్త దృక్పథముతో చూచుట ఎంతో సహాయకరముగానుండును. కాని మనము ఇంకను కాలము మరియు స్థలమునకు బంధితులమై సృష్టించబడిన సృష్టములు.

**పదిహేడవ పాఠము:**

**" ఆత్మీయ సత్యము జీవిత మర్మములోనికి ఒక క్రమమైన కీలక సూత్రములవంటివి."**

ఆత్మీయ సత్యమనేది నీ స్వంత హృదయములో కనుగొనబడినది. జీవితముయొక్క అర్థము మరియు సంఘటనలు - వీటన్నిటికి అనుదిన జీవితములో వచ్చే జాడల ద్వారా వెదకినప్పుడు అర్థమును కనుగొన వచ్చును.

**పదిహేడవ పాఠము:**

**ఆత్మీయ సత్యమనేది మనకు దేవునిచేత బయలుపరచబడియున్నది.**

దేవుడు మన జీవితములో పనిచేయును. మన జీవితముయొక్క అనుదిన సంఘటనలలోను వాటి వివరములలోను అర్థమున్నది. కాని ఈ సంఘటనల వివరాలను మనము మనకిష్టమైన రీతిలో వివరించలేము. ఆయన ఎవరో, మానవుని మరియు లోకముయొక్క స్వభావము ఏమిటో - జీవితముయొక్క ఈ మూలసత్యాలు దేవునిచేత మనకు బయలుపరచబడినవి.

పద్దెనిమిదవ పాఠము:

**" ఆత్మకు నిన్ను కలుసుకోవాలని ఉంది. దాని ఆహ్వానమును అంగీకరించుటకు నీవు ఏ అడ్డంకులు లేకుండా ఉండాలి."**

**" నీవు వెదకినప్పుడు, అది నీ హృదయములో ప్రారంభించాలి. హృదయముయొక్క గుహ సత్యానికి గృహమైయున్నది."**

మంచి-చెడు మరియు సరియైనది-తప్పు అనే రెండిటి మధ్య జరిగే పోరాటములో మనలను మనము ఇరికించుకొను చున్నాము. జ్ఞానము పొందిన వ్యక్తి

పద్దెనిమిదవ పాఠము:

**చెడు అనేది వాస్తవమైనది. హృదయము మోసకరమైనది.**

చెడు అనేది వాస్తవమైనది. చెడుకు మరియు నీతినియమాలకు అతీతంగా జీవించుట మోసకరమైనది. చెడుకు పరిష్కారము (హత్య మరియు వినాశనము) చెడు లేదనుట కాదు కాని చెడును ఎదిరించి, మంచితనమును, క్షమాపణను, దయను మరియు కృపను వెంటాడుట. అవినీతి మానవజాతికి పూర్తిగా భయంకరమైనది. హృదయము చాల మోసకరమైనది కాబట్టి సత్యము

ఈ బాధాకరమైన స్థలములో ఉండడు కాని ఈ ద్వంద వైఖరినుండి బయటికి తప్పించుకొంటాడు. మనము మంచి చెడులను మరియు స్వర్గనరకాలను సృష్ఠించుకొన్నాము. మన ఇష్టాలు ఈ మంచిచెడులతో కూడుకొనిన ద్వంద జీవిత చక్రమునుండి మనలను విడుదల చేయగలవు. ఆత్మ, జీవితము యొక్క అర్థమునకు కీలక సూత్రములనిచ్చుటకు ప్రయత్నించుచున్నది. ఈ కీలక సూత్రముల మర్మమును తెలిసికొనుటయే జీవితముయొక్క గొప్ప పోరాటము.

యొక్క మూలము బయటినుండి, దేవునినుండే రావలెను(3).

పంతొమ్మిదవ పాఠము:

***" మాంత్రికులు ఎప్పుడునూ కోరికలను తప్పు పట్టరు. వారి కోరికలను అనుసరించుట ద్వారానే మాంత్రికులౌతారు."***

***" నీ హృదయములోని ప్రతి కోరికను పోషించుము."***

కోరకలను తప్పు పట్టకూడదు. మనము కోరికలను వెంటాడి వాటి ద్వారా పరిపక్వాన్ని మరియు కరుణారసాన్ని చేరుకోవాలి. మనము మన భౌతిక మరియు ద్రవ్యసంబంధమైన కోరికలను తీర్చుకొనుచుండగా ఉన్నతి కోరికలకు మనము తీసికొని పోబడుతాము. నీలోని

పంతొమ్మిదవ పాఠము:

***కోరికలు మంచివి లేక చెడ్డవిగా విశ్లేషించబడాలి(వేరుపరచబడాలి).***

కోరికలు మంచివిగా లేక చెడ్డవిగా వేరుచేయబడాలి. ఒకడు తన పొరుగువానికి సంబంధించినవి లేక వాని భార్యను కోరవచ్చును. ఈ కోరికలననుసరించి పనిచేయడం చెడు అవుతుంది. ఉన్న(ఈ) కోరికలనాధారంగా ఉన్నత విషయాలను ఆశించుట మోసకరమైనది. కోరికలను తీర్చుకొనుట ద్వారా ఎంతమాత్రమును తృప్తికలుగదు కాని మరి ఎక్కువ కోరికలు, ఇంకా ఎక్కువ ఆశలు పుడ్తాయి. తెలివి కల్గినవాడు నాశనకరమైన మరియు మంచి కోరికల మధ్య వ్యత్యాసాన్ని గుర్తిస్తాడు.

దైవత్వాన్ని తెలిసికోవాలనే తుది కోరికలకు నడిపించే జీవిత గొలుసులో ప్రతి కోరిక ఒక వలయము(లింకు).

ఇరువైయవ పాఠము:

***" నీవు లోకానికి అత్యధిక మేలు చేయుట అనగా ఒక మాంత్రికుడుగా ఆగుట."***

నమ్మకము మీదనే నమ్మకముంచు. మాంత్రికుని మార్గములో నడువుము. తెగతెంపులు కల్గిన జీవితమును జీవించు. భూమితో నీవు ఏకమై యున్నావు మరియు నీ ఆత్మను ఆ భూమికే చేర్చాలి. నీవు ఒక వ్యక్తివి కాని నీవు భూమిలోనే ఒక భాగానివి కూడా, ఇది తెలిసికొని భూమియొక్క ఆత్మతో ఒకటిగా నడుచుకో.

ఇరువైయవ పాఠము:

***యేసుక్రీస్తును వెంబడించు!***

దేవునియందు విశ్వాసముంచుము. యేసుక్రీస్తులో నీ కొరకు దేవుడు చేసినట్లుగా త్యాగపూరితమైన ప్రేమాజీవితమును జీవించుము. నీవు భూమినుండి వేరుచేయబడిన ప్రత్యేకమైన బాధ్యతగల్గిన నైతిక సృష్టివి. అయిననూ భూమిని గూర్చిన జాగ్రత్త విషయములో బాధ్యుడవు. దేవుడు ఏమి కోరుచున్నాడో నేర్చుకో - ప్రతిమార్గము నిర్మలమైన, సరియైన, మంచిదైన మరియు పరిశుద్ధమైన మార్గము. ఆయన మార్గములలో నడువుము.

- పాల్ రీడ్.

(1) చోప్ర దీపక్ ద వే ఆఫ్ ద విసర్డ్, నీకు కావలసిన జీవితము కొరకై సృష్టించబడిన ఇరువై ఆత్మీయ పాఠములు, హార్మనీ బుక్స్, న్యూయార్క్, 1995.

(2) 1 యోహాను 4 :10.

(3) యిర్మియా 17 : 9.